## క్లుప్తంగా

### మానసిక రోగులను గుర్తించాలి



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

**చిలప్‌చెడ్(నర్సాపూర్):** గ్రామాల్లో మానసిక రోగులను గుర్తించి వారి వివరాలను తమకు అందజేయాలని సైకియాట్రిస్ట్ డాక్టర్ శ్వేత అన్నారు. బుధవారం ఆమె డీఎంహెచ్‌ఓ ఆదేశాల మేరకు మండల కేంద్రం చిలప్‌చెడ్‌లోని పల్లె దవాఖానను పరిశీలించి, గ్రామంలో మానసిక రోగులు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో మానసికంగా ఏదైనా లోపం ఉన్న వాళ్లు( వీపరీతమైన కోపం, చేసిన పనినే పదే, పదే చేయడం, విచిత్రంగా ప్రవర్తించడం) ఉంటే, మెదక్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతీ గురువారం వారికి నిపుణులైన వైద్యులు చికిత్స అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పిజియోథెరపిస్ట్ గ్రేసీ, సోషల్ వర్కర్స్ భాగ్య, సురేశ్ పాల్గొన్నారు.

### హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న అర్చకుడు

**చిలప్‌చెడ్(నర్సాపూర్):** మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గ్రామస్తులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. మాధవానంద సరస్వతీ సూచనల మేరకు గ్రామస్తుల సహకారంతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అర్చకుడు గిరిధారి శర్మ , గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

### ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు

**రేగోడ్(మెదక్):** ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శంకర్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా విఠల్ రావు, ఉపాధ్యక్షుడిగా షఫీ, ప్రధాన కార్యదర్శిగా సుభాష్, సమాచార కార్యదర్శిగా పూర్ణచందర్, కోశాధికారిగా ముబీన్, ప్రచార కార్యదర్శిగా ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా నాగభూషణం, బ్రహ్మచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### నిబంధనలు పాటించండి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**రామాయంపేట(మెదక్):** పట్టణంలో బుధవారం పోలీసులు రోడ్డు భద్రత విషయమై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఐ రంజిత్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**తూప్రాన్:** వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చునాని సీఐ కృష్ణ పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద ప్రజలకు జీఎంఆర్, పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ శివానందం , పోలీసు, జీఎమ్మార్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆటోల దొంగ అరెస్ట్

**మెదక్ మున్సిపాలిటీ:** ఆటో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ దిలీప్‌కుమార్ బుధవారం తెలిపారు. పట్టణంలోని వెల్‌కం బోర్డు వద్ద తనిఖీ నిర్వహిస్తుండగా హవేళిఘనపూర్ మండలం మద్దుల్వాయికి చెందిన గజ్జల భిక్షపతి అలియాస్ నవీన్‌ను ఆపి వాహనానికి సంబంధించిన పత్రాలు చూపించమని అడగగా చూపించకుండా పారిపోయే ప్రయత్నం చేశాడు. దీంతో వెంటనే అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా చేసిన నేరాలు ఒప్పుకున్నట్లు తెలిపారు. మెదక్ పట్టణంలో 3 ఆటోలు, గుమ్మడిదల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక ఆటోను దొంగతనం చేయగా అతని నుంచి ఆటోలు రికవరీ చేసినట్లు చెప్పారు. అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

### మెదక్‌రూరల్ సీఐగా కేశవులు

**హవేళిఘణాపూర్(మెదక్):** మెదక్ రూరల్ సీఐగా కేశవులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. మెదక్ రూరల్ సీఐగా పని చేసిన రాజశేఖర్‌రెడ్డి మల్టీజోన్‌కు బదిలీ కాగా హైదరాబాద్ నుంచి మెదక్ సీఐగా కేశవులు బదిలీపై వచ్చారు.

# సమష్టి కృషితోనే పరిశుభ్రత సాధ్యం

**చిలప్‌చెడ్(నర్సాపూర్):** నాయకులు, అధికారులు, ప్రజల సహకారంతోనే గ్రామాల్లో పరిశుభ్రత సాధ్యమవుతుందని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, మండల ప్రత్యేకాధికారి కృష్ణయ్య అన్నారు. బుధవారం ఆయన మండల పరిధలోని చిట్కుల్ గ్రామంలో జరిగే పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారం రోజుల్లో గ్రామాల్లో పారిశుద్ధ్య లోపాలు ఉండకూడదన్నారు. ఇంటి యజమానులు సైతం తమ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, చుట్టు పక్కల పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక పాలన అధికారి శరత్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి తిరుపతి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



అల్లాదుర్గం(మెదక్): రాంపూర్‌లో మురికి కాల్వలు పరిశీలిస్తున్న ఎంపీడీఓ శంకర్

**గ్రామాల్లో పారిశుధ్య వారోత్సవాలు**

**అల్లాదుర్గం(మెదక్):** వారం రోజుల పాటు ప్రతీ గ్రామంలో పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శంకర్ చెప్పారు. బుధవారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్యంపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల ప్రత్యేక అధికారులు ఈ నెల 15 వరకు గ్రామాల్లో పర్యటించి రోడ్లపై మురికి ప్రవహించకుండా, చేత్తతో నిండిన మురికి కాల్వలను శుభ్రం చేయించాలన్నారు. పిచ్చి మొక్కలతో ఇబ్బందిగా ఉంటే తొలగించాలన్నారు. రాంపూర్ గ్రామంలో మురికి కాల్వలు శుభ్రం చేయాలని కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేషారెడ్డి, బల్‌రాంరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల హెచ్‌ఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్‌కు అందరూ సహకరించాలి**

**చిన్నశంకరంపేట(మెదక్):** పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్‌కు అందరూ సహకరించాలని నార్సింగి ఎంపీపీ సబిత కోరారు. బుధవారం నార్సింగి మండలంలోని వల్లూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ.. ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు పారిశుద్ధ్య నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ కరీం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అంజిరెడ్డి, ఐకేపీ సీసీ సుల్తానా పాల్గొన్నారు.

**గ్రామాల్లో పరిశుభ్రంగా ఉండాలి: ఎంపీడీఓ శ్రీనివాస్**

**కొడిపల్లి(నర్సాపూర్):** గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం ఉండాలని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కొడిపల్లిలో గ్రామసభను నిర్వహించి అనంతరం గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో పరిశుభ్రంగా ఉండాలన్నారు. మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. దీంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రత్యేకాధికారులు గ్రామసభను నిర్వహించి గ్రామంలో పర్యటించారు.

**బొడ్మట్‌పల్లిలో గ్రామసభ**

**టేక్మాల్(మెదక్):** మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో ప్రత్యేక అధికారి, తహసీల్దార్ కృష్ణ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఇందులో పంచాయతీ కార్యదర్శి మౌనిక, నాయకులు తదితరులున్నారు.

**మనోహరాబాద్(తూప్రాన్):** మండలంలోని కూచారం గ్రామంలో పలు వీధుల్లో ఎంపీడీఓ యాదగిరిరెడ్డి పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి కొండాపూర్‌లో గ్రామసభ నిర్వహించి పారిశుద్ధ్య పనులపై గ్రామస్తులతో చర్చించారు.

**వెల్దుర్తి(తూప్రాన్):** ఉమ్మడి వెల్దుర్తి మండలంలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు ఏర్పాటు చేశారు. మెల్లూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఎంపీపీ స్వరూపరెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ బాబు, ప్రత్యేక అధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో..

**అభివృద్ధికి సహకరించాలి**

**వెల్దుర్తి(తూప్రాన్):** మండలంలో జరుగుతున్న అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని ఎంపీపీ స్వరూపరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్యక్రమాలపై జరిగే స్పెషల్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్ తులసీరాం, డీఎల్‌పీఓ శ్రీనివాస్‌రావ్, ఎంపీఓ విఘ్నేశ్వర్, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

### పనులపై గ్రామసభ

**నిజాంపేట(మెదక్):** మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేకాధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని చల్మెడ గ్రామంలో ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌చారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో రోడ్డు, మురికి కాల్వలను శుభ్రం చేసుకోవాలి. యువత, మహిళలతో శ్రమదానం నిర్వహించి తడి, పొడి చెత్త వేరు చేయాలని సూచించారు. రహదారులపై ఉన్న చెత్త, మట్టి కుప్పలను తొలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకట నర్సింహ్మరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రమేశ్, ఆకుల మహేశ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట(మెదక్): చల్మెడలో గ్రామసభను నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు



మురికి కాల్వలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి



కొడిపల్లి(నర్సాపూర్): ముట్రాజ్‌పల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్న ఎంపీఓ కలీముల్లా



చిన్నశంకరంపేట(మెదక్): గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ సబిత



మనోహరాబాద్(తూప్రాన్): కూచారంలో ..



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కిషన్

### వైద్య శిబిరాలతో ప్రజలకు ఉపయోగం

**పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్**

**రేగోడ్(మెదక్):** లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్ తెలిపారు. మండల కేంద్రం రేగోడ్‌లో బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వంద మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ చైర్మన్ సంగమేశ్వర్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు చోటుమియా, ఎంపీటీసీ శ్రీకాంత్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పీర్యానాయక్, శంకరప్ప, కే.రాధకిషన్, దింగంబర్‌రావు, డాక్టర్ కరిష్మా, వైద్య బృందం నివాస్, నిఖిల్, నవీన్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యారంగ సమస్యలపై దృష్టి సారించండి



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి

**నర్సాపూర్:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలపై దృష్టి పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి కోరారు. బుధవారం నర్సాపూర్‌లోని ఓ ప్రైవేట్ కాలేజీలో జరిగిన యూనియన్ మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి పద్మారావు, కార్యదర్శి రవి, ఇతర ప్రతినిధులు శ్రీ జ్యోతి, విశాలాక్షి, అస్రాషాహిన్, నాగుల్‌మీరా, శివశంకర్, గంగాధర్ చంద్రమణి, జయమ్మ, సుహాసిని, జబీనా సుల్తానా పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**కొల్చారం(నర్సాపూర్):** మండలంలోని రంగంపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ బాధ్యతలు చేపట్టి, తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను దర్శించి పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయులుగా సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వహించడంపై అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కలెక్టర్‌గా మధుశ్రీ, డీఈఓగా రుచిత, ఎంఈఓగా అర్జున్, హెచ్‌ఎంగా నందిని, ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ బాధ్యతలను చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, నారా యణరెడ్డి, ప్రియాంక, రజిత పాల్గొన్నారు.

**రామాయంపేట(మెదక్):** మండలంలోని సుతారిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నాగరాజు, ఉపాధ్యాయులు బాపురెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, అనిల్‌కుమార్, మమత పాల్గొన్నారు.



రామాయంపేట(మెదక్): సుతారిపల్లిలో..



కొడిపల్లి ప్రాథమిక పాఠశాలలో..



ఉపాధ్యాయులతో విద్యార్థులు



చిన్నశంకరంపేట(మెదక్): జంగరాయి యూపీఎస్ పాఠశాలలో..

**చిన్నశంకరంపేట(మెదక్):** మండలంలోని జంగరాయి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు. ఉపాధ్యాయులైన విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం రమేశ్‌చారి, ఎంఈఓ బుచ్యానాయక్ అభినందించారు.

**కొడిపల్లి(నర్సాపూర్):** మండల కేంద్రం కొడిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. హెచ్‌ఎం సర్వేశ్వర్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, హరినారాయణ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

**రామాయంపేట సీఐ వెంకటేశ్**

**నిజాంపేట(మెదక్):** సైబర్ నేరాలపై అప్రమతంగా ఉండాలని బుధవారం నిజాంపేటలో పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా ఆయన గ్రామస్తులతో అవగాహన కల్పించారు. ఈ మేరకు రామాయంపేటకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన నిజాంపేట పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరు ఓటీపీలు అడిగినా వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో మన బ్యాంక్ డబ్బులు డ్రా చేసే అవకాశం ఉందని, సైబర్ నేరస్తులు మన ఖాతా నుంచి డబ్బులు డ్రా తెలిపారు. అలాగే రోడ్డు రహదారి వారోత్సవాల్లో భాగంగా ఎస్పీ బాలస్వామి ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఒకార్యక్రమంలో సీఐ వెంకటేశ్, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది వేణుగోపాల్, వినోద్, నవీన్ పాల్గొన్నారు.

**చేగుంట(తూప్రాన్):** సైబర్ నేరాలతో పాటు ఆన్‌లైన్ మోసాలపై మండలంలోని పోతాన్‌పల్లిలో విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హరీశ్, ఏఎస్ఐ రవీందర్, కళాబృందం సురేందర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నిజాంపేటలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ వెంకటేశ్

## సంక్షిప్త వార్తలు

**◆ పత్తి రైతులను ఆదుకోవాలి**

**రేగోడ్(మెదక్):** పత్తి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సర్దార్, ప్రధాన కార్యదర్శి గౌరి బుధవారం డిమాండ్ చేశారు. సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు, యథావిధిగా కొనసాగించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అనేక మంది రైతులు, కౌలు రైతులు తమ భూముల్లో వేలాది ఎకరాల్లో పత్తి పంట వేసి ఉన్నారని, సీసీఐ రైతులకు మద్దతు ధర ఇవ్వాలని చెప్పారు.

**◆ ప్రత్యేక నిధులు ఇవ్వండి**

**శివ్వంపేట:** మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖను మండల కాంగ్రెస్ నాయకుడు నవీన్‌గుప్తా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖను కలిసి మండలంలో పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకుపోయి, వాటి పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరానని చెప్పారు.

**◆ వివాహిత అదృశ్యం**

**తూప్రాన్:** మతిస్థిమితం లేని వివాహిత అదృశ్యం అయిన సంఘటన మండలంలోని దతార్‌పల్లిలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పుట్నాల భాగ్యమ్మ కూతురు శ్వేత (26ను ఐదేళ్ల క్రితం మనోహరాబాద్ మండలంలోని లింగారెడ్డిపేటకు చెందిన వ్యక్తితో వివాహం చేశారు. మతిస్థిమితం సరిగా లేకపోవడంతో రెండేళ్ల క్రితం విడాకులు తీసుకుని ఇంటి వద్దే ఉంటుంది. ఈక్రమంలో ఈనెల 4న తల్లి బంధువుల ఇంటికి వెళ్లి వచ్చే సరికి కూతురు శ్వేత కనిపించలేదు. దీంతో బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

**◆ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి**

**టేక్మాల్(మెదక్):** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలువు దినంగా ప్రకటించాలని తహసీల్దార్ కృష్ణకు గిరిజన నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇందులో బంజారా సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్‌నాయక్, నాయకులు చంద్రశేఖర్, రెడ్యానాయక్, చందూనాయక్ ఉన్నారు.

**◆ అందరూ పరిశుభ్రత పాటించాలి**

**హవేళిఘణాపూర్(మెదక్):** గ్రామాల్లోని ప్రజలందరూ పరిశుభ్రత పాటించి, ఇంటి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మైనింగ్ శాఖ ఏడీ, మండల ప్రత్యేక అధికారి జయరాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మంభోజిపల్లి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రత్యేక అధికారి సాల్మన్, పంచాయతీ కార్యదర్శి నగేశ్, ఆంజనేయులు, రాజ్యలక్ష్మి, రమాదేవి తదితరులు ఉన్నారు.

**◆ ఇద్దరు అరెస్టు**

**తూప్రాన్:** మండలంలోని వెంకటాయిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో దొంగతనానికి పాల్పడిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శివానందం బుధవారం తెలిపారు. పాఠశాలలో 2023 డిసెంబర్ 31న పాఠశాల గది తాళం పగులగొట్టి ట్యాబ్‌ను అపహరించుకెళ్లారు. గ్రామంలో అనుమానస్పందంగా తిరుగుతుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ట్యాబ్‌ను దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని చెప్పారు. ట్యాబ్‌ను స్వాధీనం చేసుకొని ఇరువురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

**◆ బాధ్యతలు స్వీకరణ**

**శివ్వంపేట:** శివ్వంపేట ఎస్ఐగా మహిపాల్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పని చేసిన రవికాంతరావు మెదక్ టౌన్‌కు బదిలీ అయ్యారు. పాపన్నపేటలో ఎస్ఐగా పని చేసిన మహిపాల్‌రెడ్డి బదిలీపై శివ్వంపేటకు వచ్చారు.

## ఘనంగా మల్లన్న ఉత్సవాలు

**కొడిపల్లి(నర్సాపూర్):** మల్లికార్జునస్వామి కృపతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని బూరుగడ్డలో మల్లికార్జునస్వామి ఉత్సవాల్లో ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో గొల్లకుర్మ యాదవ సంఘం సభ్యులు, ఎంపీపీ రాజునాయక్, ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామాగౌడ్, శివాంజనేయులు, ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్‌లు అంజమ్మ, ఎల్లం, నర్సింగారావ్, సొసైటీ డైరెక్టర్ రాయగిరి, నాయకులు నర్సింలు, ఆంజనేయులు, కొమురయ్య, మల్లేశం, శేఖులు, సంతోష్‌గౌడ్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**పాపన్నపేట(మెదక్):** గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల నాయకుడు అశోక్ అన్నారు. బుధవారం ఇన్‌చార్జి ఎంపీడీఓ లక్ష్మీకాంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, డంప్‌యార్డు నిర్వాహణ, తదితరల పనుల కోసం పంచాయతీ కార్మికులు నిత్యం శ్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వం హయాంలో సైతం 34 రోజుల సమ్మె చేసిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి, వెంటనే ఉద్యోగ క్రమబద్ధీకరణతో పాటు వేతనాలు పెంచాలని, తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ నెల 16న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలన్నారు. వీరి వెంట పంచాయతీ సిబ్బంది మాణిక్యం, దినకర్ తదితరులు ఉన్నారు.



ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

**చిన్నశంకరంపేట(మెదక్):** మండలంలోని జంగరాయి గ్రామంలో దోమల నివారణ మందును స్ప్రే చేసి కార్యక్రమాన్ని ఎంపీపీ భాగ్యలక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్, గ్రామ కార్యదర్శి భాను, గ్రామ నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

## మెరుగైన ఫలితాలు సాధించాలి

**వెల్దుర్తి(తూప్రాన్):** పదో తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఆడిట్ అధికారి రాకేశ్ సూచించారు. వెల్దుర్తి ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. హెచ్‌ఎం సాంబయ్య, ఉపాధ్యాయులు సాయిరాం, అక్బర్, నవీన్, జానీ, నవనీత, సునీత, అర్చన తదితరులు ఉన్నారు.

**విద్యార్థి దశలో ఇంటర్ కీలకం**

**పాపన్నపేట(మెదక్):** విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ కీలకమని డీఎల్పీ, మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్‌కుమార్ అన్నారు. ఇంటర్ వార్షిక పరీక్షల నేపథ్యంలో ఆయన బుధవారం పాపన్నపేట జూనియర్ కళాశాలను సందర్శించి ఏర్పాట్లను, కళాశాల రికార్డులను పరిశీలించారు. ప్రిన్సిపాల్ నర్సింలు స్పెషల్ ఆఫీసర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



స్పెషల్ అధికారిని సన్మానిస్తున్న లెక్చరర్లు

**చిన్నశంకరంపేట(మెదక్):** పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎంఈఓ బుచ్యానాయక్ కోరారు. చిన్నశంకరంపేట కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు.

### కేంద్ర పథకాలపై అవగాహన

**పెద్దశంకరంపేట(మెదక్):** కేంద్ర ప్రభుత్వం పథకాలపై ప్రజలకు బీజేపీ మండలాధ్యక్షుడు విఠల్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం గావ్ చలో అభియాన్‌లో భాగంగా పేటతో పాటు ఆయా గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు. నాయకులు శ్రావణ్‌కుమార్, అనిల్, కృష్ణ, రాజుపటేల్, సుధాకర్, బాబు, విజయ్, సుభాష్ తదితరులున్నారు.